కథ

# ప్రేమంటే తెలుసా మీకు

— అనన్య

వంటింట్లోంచి హాలులోకి వచ్చాను. మనవరాలు స్మిత, దాని ఫ్రెండు రమ మాట్లాడుకుంటూ టి.వి. చూస్తున్నారు. టైమ్ సాయంత్రం అయిదు గంటలయింది. ఇప్పుడు దూరదర్శన్‌లో లలిత సంగీతం వస్తోంది. పిల్లలేమో 'వి'ఛానెల్ చూస్తున్నారు. "స్మితా! డిడి-1 పెట్టమ్మా! లలిత సంగీతం వస్తోంది" అన్నాను.

"అబ్బా! లలిత సంగీతమేం చూస్తావు బామ్మా! పాటలు బావుండవు. పాడేవారు బావుండరు. బందీ లాగో, బుద్ధిమంతుడైన బాలుడిలాగానో చేతులు కట్టుకుని పాడతారు. చక్కగా మైకేల్ జాక్సన్ పాట చూడరాదూ! ఎంత లవ్లీగా వుంటాడో పాడుతున్నప్పుడు!" అంటూనే ఛానెల్ మార్చింది స్మిత.

"ఇప్పుడు ప్రేమించే హృదయానికి" పాట శ్రీ బంటి స్వీయ సంగీతంలో పాడతారు అని ప్రకటించింది ఎటు చూస్తోందో కూడా అర్థం కాని ఓ అనౌన్సర్.

"ఆహా! బామ్మ గారికి భాగవత, రామాయణాల మీద ఆసక్తి పోయి ప్రేమ పాటల మీదికి గాలి మళ్ళినట్టుందే!" అని నవ్వుతూ ఆటపట్టిస్తోంది రమ.

"మాట్లాడకుండా చూసి తర్వాత కామెంట్ చేయండి" అన్నాను.

"ప్రేమించే హృదయానికి ప్రణమిల్లవే, మనసా ప్రణమిల్లవే" అంటూ భావయుక్తంగా, చక్కని గొంతుతో శ్రావ్యంగా పాడటం మొదలుపెట్టాడు బంటి. పాట పూర్తయ్యేంత వరకూ మెదలకుండా చూశారు పిల్లలు. పాట అయిపోయింది. "ఇంక మీకిష్టమైన ఛానెల్ పెట్టుకోండి. నాకిష్టమైన కార్యక్రమం అయిపోయింది" అన్నాను.

"ఎంత బాగుంది పాట! గానంలో వుందో, గీతంలో వుందో మత్తు తెలియదు కాని మనసంతా అదోలా బరువెక్కి పోయింది" అంది స్మిత.

"నాకెందుకో ఏడుపొచ్చేసిందే!" అంది గద్గద స్వరంతో రమ.

"మరి మీరెప్పుడైనా జాక్సన్ పాటలు చూసినప్పుడు ఇట్లాంటి అనుభవం కలిగిందా?" అడిగాను.

"లేదు" అన్నారిద్దరూ ఒక్కసారిగా.

"అదే మరి మన తెలుగు భాషలో వున్న సొగసు. అందులోనూ బంటి తాదాత్మ్యం చెంది పాడటంతో ఆ పాట మీ మనసు పొరలు తాకింది" అన్నాను.

"భలేగా చెప్పారండీ. ఇంత చక్కటి ప్రేమ గీతాన్ని పాడిన బంటికి ఎంత ఫాలోయింగ్ వుందో! ఇంతకీ ప్రేమంటే ఏమిటంటారు బామ్మగారూ? మీరు ఎవరినయినా ప్రేమించారా లేక ఎవరి చేతనయినా ప్రేమించబడ్డారా?" అచ్చు రిపోర్టర్‌లా అడిగింది రమ.

"బామ్మకి ప్రేమ గురించి ఏం తెలుస్తుంది? ఆరోజుల్లో ప్రేమలు అవీ ఎక్కడున్నాయి? చింతకాయ పచ్చడి ఎలా చేయాలి? అరిసెలలో ఎంత బెల్లం వేయాలి? లక్ష ఒత్తుల నోము ఎలా నోచాలి? ఇవి అడిగితే ఠకీమని చెబుతుంది. ప్రేమ గురించి నేను చెబుతాను" అంది స్మిత.



నేను మెల్లిగా లేచి నా గదికి వచ్చేశాను. కాని స్మిత మాటలు ఇంకా మార్మోగుతూనే వున్నాయి.

"ప్రేమంటే ఒకళ్ళకి ఒకళ్ళు దగ్గరగా వుండడం, కళ్ళల్లో కళ్ళు పెట్టి చూడడం, మొహంలో మొహం పెట్టి నవ్వడం, 'ఐ లవ్ యు', 'ఐ మిస్ యు' అని చెప్పడం" అంటూ చాలా ఉత్సాహంగా చెబుతోంది.

నాకు నవ్వొచ్చింది నా మనవరాలి 'ప్రేమ' నిర్వచనం విని. ఇంకా నయం. ఒక వంద ... డ్యూయెట్ పాడుతూ డాన్స్ చేయడం అని చెప్ప లేదు అనుకున్నాను. నాకు తెలిసి నా మనవరాలు ఇంకా ప్రేమలో పడలేదు. ఇదంతా సినిమాల ప్రభావమే.

"అమ్మాయ్ నీకు బాయ్ ఫ్రెండ్స్ వున్నారా?" రమని అడిగాను.

"మా డాన్స్ క్లాసులో నాగరాజు అనే అబ్బాయి ఎప్పుడూ ఏదో ఒకటి మాట్లాడాలని ప్రయత్నిస్తుంటాడు. మా ఎదురింట్లో స్టూడెంటు తన గది కిటికీ లోంచి నావైపు చూస్తుంటాడు. వీళ్ళు నన్ను ప్రేమిస్తున్నారంటావా?" అని అడిగింది రమ స్మితను. స్మిత ఏం జవాబు చెప్పిందో నాకు వినిపించలేదు. నా మనసు గతం లోకి వెళ్ళింది. బామ్మకి బాయ్ ఫ్రెండేమిటి?. అనుకుంటున్నారు. బామ్మ కూడా బాల్యం, యవ్వనం దాటేసి వృద్ధాప్యంలోకి వచ్చిందని వాళ్ళు ఊహించలేకుండా వున్నారు కలల వయసు దాటి ఆధ్యాత్మికమైన ఆలొచనల్లోకి వచ్చిందని జీర్ణించుకోలేకపోతున్నారు. నేను స్మిత వయసులోకి వెళ్ళిపోయాను.

*** ***

రెండు చేతులనిండా గోరింటాకు పెట్టుకుని రాధా వాళ్ళింటికి వెళ్ళాను. లోపల ఎవరితోనో మాట్లాడుతోంది అది. తిరిగి వచ్చేస్తుంటే "పరీ! వెళ్ళిపోతావేంరా!" అని పిలిచి "ఇదిగో ఇతను మా నాన్నగారి స్నేహితుడి కొడుకు. మన కాలేజీకి లెక్చరర్‌గా వచ్చాడు. రవీ, తను పరిమళ. నా స్నేహితురాలు" అని పరిచయాలు చేసింది. చామన ఛాయగా, పొడుగ్గా వున్నాడు. మగవాళ్ళతో మాట్లాడమే అలవాటు లేని నేనేం మాట్లాడగలను? రెండు చేతులూ జోడించి నమస్కారం చేశాను గోరింటాకు సంగతి మరచి. ఒక చేతిది వూడి బయటికి వచ్చింది. నా ఇబ్బంది గమనించి గట్టిగా నవ్వింది రాధ. అతని వైపు చూశాను. నవ్వు ఆపుకునే ప్రయత్నంలో వున్నాడు రవి. చిన్నతనంగా అనిపించి గిరుక్కున తిరిగి వెళ్ళిపోయాను వెనకాల నుంచి రాధ పిలుస్తున్నా.



మర్నాడు కాలేజీలో రవి కనిపించాడు. నవ్వబోయారు. నేను తల దించుకుని వెళ్ళిపోయాను. ఆయన ఇంగ్లీషు లెక్చరరే కాని మాకు రారు. అందుకని అంత మర్యాద ఇవ్వకపోయినా ఫర్వాలేదనుకున్నాను.

ఒక వారం తర్వాత క్లాసుకి ఒక నోటీసు వచ్చింది. 'ఇంటర్ కాలేజియేట్ యూత్ ఫెస్టివల్'కి ఈ క్రింది వారిని సెలెక్ట్ చేశాము. వారు స్టాఫ్ రూమ్‌లో రవీంద్రనాథ్ గారిని కలవమని. సంగీతంలో నా పేరు వుంది. అందరూ నన్ను మెచ్చుకున్నారు. నాకైతే ఏం సంతోషం అనిపించలేదు. ఈ సంగీత పోటీలు నాకు చాలా విసుగ్గా వుంటాయి. నాకసలు ఉత్సాహం లేదు. కాని మా అమ్మ పోరుకి ఈ పోటీల్లో పాలగొనడం తప్పదు. పాటలు రాసి మరీ నాతో పాడిస్తుంది. కరెక్టుగా పాడేవరకూ తినేస్తుంది. మా ఇంట్లో బీరువాలో నాకు వచ్చిన కప్పులు, బహుమతులు అన్నీ నాకు కాదు, మా అమ్మకే చెందడం న్యాయం అనిపిస్తుంది. నాకు పాటలు ఇష్టమే కాని ఈ పోటీలు, ప్రయాస నచ్చవు. ప్రతిసారీ ఈ పోటీ తర్వాత 'ఇంక ఏ పోటీల్లో పాల్గొనేది లేదు' అని చెప్పాలనుకునేదాన్ని. కాని ధైర్యం చాలేది కాదు. అమ్మ మాటకి ఎదురు చెప్పలేను. అలాగని అమ్మ 'లేడీ హిట్లరు' కాదు. కనీసం అపశృతులతో పాడి పాటను ఖూనీ చేసి వస్తే నాకు బహుమతి రాదు. ఇక నన్ను పాల్గొనమని అమ్మ పోరదు అనుకునేదాన్ని. కానీ అదేం చిత్రమో కాని వేదిక ఎక్కి మైకు పట్టుకునే సరికే నా గొంతు లోనుంచి పాట జలపాతమై జారేది.

సాయంత్రం స్టాఫ్ రూమ్‌కు వెళ్ళాను ఒక్కత్తినే. రమ్మని రాధని అడిగితే "నన్నేమన్నా సెలెక్ట్ చేశారా? నేనెందుకు రావాలి తోక వెంబడి నారాయణ లాగా" అంటూ ఇంటికి వెళ్ళిపోయింది. వ్యాసరచన, డిబేటింగ్ కోసం కొందరు పిల్లలు అక్కడ వున్నారు. రవీంద్రనాథంటే ఎవరో అనుకున్నాను. రాధా వాళ్ళింట్లో చూసిన రవే. ఎలాగో అనిపించింది. ఏం పాటలు పాడదల్చుకున్నారో ఆ పాటలను కాగితంపై వ్రాసి తీసుకొచ్చి పాడి వినిపించవలసిందిగా కోరారు. సరేనని వచ్చేశాను. మర్నాడు ఆయన టేబుల్ దగ్గర లిస్ట్ పెట్టి వచ్చేశాను (అది కూడా అమ్మ ఎంపిక చేసిందే). వారం రోజుల్లో మేం ఐదుగురు స్టూడెంట్లు, రవి గారితో కలసి వైజాగ్ వెళ్ళాం. ఇంకొక అమ్మాయి వుంది కాని తను అంతగా నాతో కలవలేదు. ఎప్పుడెప్పుడు ఈ పోటీలయ్యి ఇంటికి వస్తానా అని పించింది. "వెన్నెలా వెన్నెలా" అన్న దేవులపల్లి కృష్ణశాస్త్రి గారి పాట పాడాను. నాకే మొదటి బహుమతి వచ్చింది. "చాలా అద్భుతంగా పాడావు. కాలేజీకి పేరు తెచ్చావు, అయితే మళ్ళీ నేషనల్ లెవెల్‌లో ఢిల్లీలో పోటీలు జరుగుతాయి. అక్కడ పాల్గొనాలి" అన్నారు రవి.

మళ్ళీ పోటీలనే సరికి నా గుండెల్లో రాయి పడింది. తిరిగి వచ్చాక ఆయన పరిచయంతో రవి గారు అప్పుడప్పుడు పలకరిస్తూ వుండేవారు. బాగుండదని జవాబిస్తుండేదాన్ని. ఢిల్లీ కూడా వెళ్ళాను. ఈసారి వేరే వూరి నుంచి వచ్చిన అమ్మాయిలతో కొంచెం పరిచయమై అంత బోరు కొట్టలేదు. నాకు రెండవ బహుమతి వచ్చింది. అసలు నాకే ఫస్ట్ ప్రైజ్ రావాలని, దక్షిణాది, ఉత్తరాది భేద భావంతో ఇవ్వలేదని, "వెన్నెల కురిసే శారద రాత్రి" అన్న వడ్డేపల్లి కృష్ణ గారి పాట నేను చాలా బాగా పాడానని రవి గారు మా కాలేజీలో చెప్పారు. నేనేం అనుకోలేదు కాని మా అమ్మ కొంచెం బాధపడింది. రవి కూడా నిరుత్సాహపడ్డట్టున్నారు.

ఒక రోజు సాయంకాలం ప్రాక్టికల్స్ ముగించి బయటికి వచ్చేసరికి కొంచెం లేటయింది. రవి కనిపించారు. "నేను ఇంటి దాకా తోడు రానా?" అంటే అక్కర్లేదు, రిక్షాలో వెళ్ళిపోతానన్నాను. రిక్షా ఎక్కే వరకూ ఉన్నారు. తర్వాత హఠాత్తుగా "పరిమళా, రేపు క్లాసులయ్యాక ఒకసారి స్టాఫ్ రూమ్‌లో కలువు" అని చెప్పి వెళ్ళిపోయారు. "సరే" అన్నాను. కాని మళ్ళీ ఏ పోటీలో దేవుడా! ఇంక వుండకూడదనుకున్నాను. మర్నాడు సాయంకాలం మర్చిపోయానని చెబుదామని మెల్లిగా మొహం చాటేయాలని ప్రయత్నించినా ఆయనే పిలిచారు. ఇక తప్పలేదు. "వెనక పొగాకు తోటలో కొంచెం వెయిట్ చెయ్యి, ఇప్పుడే వస్తాను" అంటూ వెళ్ళిపోయారు రవి. ఆయన వరస నాకు నచ్చలేదు. ఆయన వైఖరి నాలో సందేహాలకు తావిచ్చింది. అయినా అప్పుడే అంత దూరం ఆలోచించి ఆయన శీలాన్ని శంకించడం మంచిది కాదనిపించింది. లేత వైలెట్ కలర్ పూవులతో విరగబూసింది తోట. నా విసుగును మరపింపజేస్తూ ఆహ్లాదం పంచుతున్నాయి ఆ పూలు. నా ఆలోచనలకు

గండె కొడుతూ ఆయన స్వరం వినిపించింది. "సారీ! లేటయింది" అంటూ వచ్చి పక్కన కూర్చున్నారు. ఉలిక్కిపడి "ఏమయింది ఇవాళ ఈయనకి" అనుకుంటూ లేవబోయాను. నా చేయి పట్టి గట్టిగా కుదేసినట్టు కూర్చోబెట్టారు. తదేకంగా నా చేయినే చూస్తూ 'పరీ' అన్నారు. ఆయన చేయి వణకడం నా దృష్టిని దాటిపోలేదు. ఆయన నన్ను ఎప్పుడూ అలా పిలవలేదు. 'పరీ! నామీద నీకు ఎలాంటి అభిప్రాయం వుంది? నువ్వంటే నాకు చాలా ఇష్టం. నువ్వు వూ! అంటే నేను మీ వాళ్ళ దగ్గరికొచ్చి అడుగుతాను" అని మెల్లిగా తల ఎత్తారు. నా గుండె వేగంగా కొట్టుకోవడం మొదలుపెట్టింది. చెమటలు పట్టున్నాయి. చెయ్యి వదిలించుకుని, కంగారుగా అక్కణ్ణించి బయటపడ్డాను. ఇంటికి ఎలా వచ్చేశానో నాకే తెలియదు. రాత్రంతా నిద్రపట్టలేదు. వయసు వచ్చినా నాకు ఇంకా ప్రేమ, పెళ్ళి లాంటి ఆలోచనలు రాలేదు. కాలేజీ, చదువు, మధ్య మధ్య పాటల పోటీలు, స్నేహితులు, అడపాదడపా ఓ సినిమా... ఇంతే జీవితం అనుకున్నాను. అలాంటిది రవి గారు ఇవాళ నన్ను ఇబ్బందికరమైన పరిస్థితిలోకి నెట్టేశారు.

రెండు రోజులు కాలేజీకి వెళ్ళలేదు. తల నొప్పని అమ్మకు చెప్పాను. అమ్మ దిష్టి కూడా తీసింది. అంత ఆలోచనలో వున్నా నాకు అమ్మ భయం నవ్వు తెప్పించింది. మూడవ రోజు లేస్తూనే అనుకున్నాను. నేను ఆయనకి భయపడి కాలేజీ ఎందుకు మానుకోవాలి? అయినా ఎన్ని రోజులని మానగలను? ఈ సారి ఆయన కనబడితే 'నాకిష్టం లేదు' అని చెప్పేస్తే సరి. నిజంగా అలా గట్టిగా చెప్పగలనా? ఇంతవరకూ ఎప్పుడూ ఎవరినీ నొప్పించే మాట అనలేదు నేను. అసలు నాకు పెళ్ళే ఇష్టం లేదని చెబితే బాగుంటుందేమో! 'వ్యక్తిగతంగా ఏమీ అనుకోనక్కరలేదు. ఈ అమ్మాయి ఎదగలేదు అనుకుంటారు అంతే' అనుకున్నాను.

కాలేజీకి తయారై బయలుదేరాను. రెండు రోజులు ఆయన కనపడలేదు. నా భయం తగ్గి కొంచెం రిలీఫనిపించింది. ఆయన కూడా నాలాగే భయపడుతున్నారేమో! అని అనుకున్నాను. తమాషాగా వుంది.

మర్నాడు కాలేజీకి తయారౌతుంటే అమ్మ పిలిచింది. "సాయంత్రం తొందరగా ఇంటికి రా! నాకు తెలిసిన వాళ్ళు మనింటికి వస్తామన్నారు" అంది.

"నీకు కావలసిన వాళ్ళు వస్తుంటే నేనెందుకు వుండడం? అసలే రెండు రోజుల క్లాసులు పోయాయి. ప్రాక్టికల్స్ చేసుకోవాలనుకున్నాను"

"ఎందుకంటే నా స్నేహితురాలు, వాళ్ళ అక్క నిన్ను చూడడానికి వస్తున్నారు. వాళ్ళ అక్క కొడుక్కి నిన్ను అడగడానికి. ఇంకా సరిగ్గా చెప్పాలంటే నిన్ను వాళ్ళ అబ్బాయికిచ్చి పెళ్ళి చేయడానికి" అంది.

"నేను పెళ్ళి చేసుకోదల్చుకోలేదు" ఖంకంగా అన్నాను.

"చూడు! నీకేం కావాలో నీకు తెలియదు. నాకు తెలుసు. ఇంతవరకూ అన్నీ చూసుకున్నాను. అలాగే నీకు మంచి జీవిత భాగస్వామిని చూస్తే నా బాధ్యత తీరుతుంది. గొడవ చేయకుండా కాలేజీకి వెళ్ళి తొందరగా ఇంటికి రా" అంది. నాకు కోపం వచ్చింది కాని అమ్మతో గెలవలేను కదా! అందుకని అలాగే కాలేజీకి వెళ్ళాను. ఇంటికి వచ్చిన తర్వాత కాస్త ధైర్యం కూడదీసుకుని అమ్మతో జగడమేసుకున్నాను.

"పెళ్ళి చేసుకుని తీరాలా! ఇప్పుడే ఏం పెళ్ళి? అసలు పెళ్ళి చేసుకవడం నాకిష్టం లేదు" అని మొండిగా నా అసమ్మతిని వునరుద్ఘాటించాను.

"చూడు మనిషి జీవితంలో పెళ్ళి చాలా ముఖ్యమైన అంశం. నీకంటూ ఒక తోడూ నీడా కావాలి. నీ మంచి చెడ్డలు చూసుకునే సహచరుడు కావాలి. నువ్వసలే చాలా డెలికేట్. నిన్ను చక్కగా చూసుకునే అతనినే చూస్తాను. ఎప్పటికీ అమ్మా నాన్నా వుంటారా? నీకెందుకు? ఈ బాధ్యత కూడా నాకే వదిలేయ్" అంటూ మరో మాటకు తావివ్వకుండా వెళ్ళిపోయింది. ఏమని బదులు చెప్పాలో కూడా నాకు పాలుపోలేదు.

బయట కొంచెం సేపటికి ఎవరివో మాటలు, ఏదో నవ్వడి వినిపించింది. "ఈవిడ గారి స్నేహితురాలికి నేను నచ్చకపోతే బాగుండును రా దేవుడా" అని మనసులో అనుకున్నాను. సినిమాలలో చూపించినట్టు మెల్లకన్ను ప్రాక్టీస్ చేస్తే ఎలాగుంటుంది? అనుకుంటూ వుండగా-

"పరీ ఇలా రా" అన్న అమ్మ గొంతు చాలా ప్రేమగా వినిపించింది. తప్పనిసరిగా లేచి వెళ్ళాను. "ఇదిగో జానకీ! ఇదే నా కూతురు పరిమళ". పరిచయం చేయడంలో చాలా గర్వం తొంగి చూస్తోంది అమ్మ గొంతులో.

తమాషాగా అనిపించి తల ఎత్తాను.

## సలీం ఖాన్ తంటాలు

ఈమధ్య ఒక పార్టీలో సల్మాన్ ఖాన్, సుభాష్ ఘయ్‌లు బాహా బాహీ ముష్టి యుద్ధానికి దిగిన విషయం తెలుసు కదా! కానీ పొద్దున లేస్తే ఒకరి అవసరం ఒకరికి ఉన్నందువల్ల నేమో సల్మాన్ ఖాన్ తండ్రి సలీం ఖాన్, సుభాష్ ఘయ్‌నీ అతని భార్య రేహానానీ డిన్నర్‌కి పిలిచి నానా తంటాలు పడి సర్ది చెప్పడంతో చివరికి గలాటా సద్దు మణిగి అమీతుమీ భాయ్ భాయ్ అనుకున్నారు.



## సునీల్ కూడా తిరుగుతున్నాడు

సినిమాలున్నా లేక పోయినా ఏదో విధంగా వార్తల్లో ఉంటే జనంలో క్రేజు తగ్గకుండా ఉంటుందనే సూత్రాన్ని బాగా వంటబట్టించుకున్నాడో ఏమో సునీల్ శెట్టి మాత్రం దీన్ని అక్షరాలా పాటిస్తున్నాడు. అవకాశం దొరికినప్పుడల్లా అటు ఐశ్వర్యా రాయ్‌నో, ఇటు రవీనానో వెంటేసుకుని అందరికీ కనిపించే విధంగా హోటళ్ళూ, రెస్టారెంట్లూ తిరుగుతున్నాడట. ఇంతకీ ఒట్టి తిరుగుళ్ళేనా? అసలు సంగతేమైనా ఉందా అని వెనుక గొణుగుళ్ళు పెరుగుతున్నాయట!



"పరీ నా స్నేహితురాలు జానకి, వాళ్ళ అక్క నిర్మల, వాళ్ళ అబ్బాయి ఇతను".

"నా పేరు రవీంద్రనాథండి". చిరు నవ్వుతో కొంటెగా చూస్తున్నాడు రవి.

"ఓహో అట్నుంచి నరుకొచ్చారా! ఘటికులే సుమండీ!"అని మనసులో అనుకున్నాను.

"రామ్మా కూర్చో!" ఆవిడ పిలిచింది. బుద్ధిగా అమ్మ పక్కన కూర్చున్నాను తల ఎత్తకుండా.

"నువ్వు చాలా బాగా పాడతావని అమ్మ చెప్పింది. ఒక పాట పాడమ్మా".

"నా గొంతు ఇవాళ బాగా లేదు" అని చెప్ప బోతుంటే అమ్మ అందుకుని " ఎన్నెన్ని పేర్లతో పిలిచినా రామా!' పాట పాడు అని ఆర్డరు జారీ చేసింది. నేను పాడాను.

"ఎంత చక్కగా పాడావమ్మా! ఆ రాముడు దిగి వచ్చినట్టే వుంది నీ పాట వింటే" అంది ఆవిడ ప్రశంసా పూర్వకంగా. మెల్లిగా తల ఎత్తాను. పరవశంగా చూస్తున్నాడు రవి నావైపు. అప్పుడు కలిగింది నాలో సిగ్గు. తక్కున తల తిప్పేసుకున్నాను. తర్వాత వాళ్ళు వెళ్ళిపోయారు.

మర్నాటి నుంచి అమ్మ ప్రారంభించింది. అతను ఎంత తెలివైనవాడో, వాళ్ళ కుటుంబం ఎంత మంచిదో, అతను ఎంత మంచి వాడంటే పైసా కట్నం వద్దు, పెళ్ళి ఖర్చులు కూడా ఇద్దరం కలిసి చేసుకుందాం' రోజా పరిమళ పాట వినే అదృష్టం కలిగితే చాలు అన్నాడుట అమ్మతో. అమ్మని నులు వుగా బుట్టలో వేసుకున్నాడు అనుకున్నాను. నా జీవితంలో అన్నీ ఇష్టం ప్రకారమే జరిగాయి. ఇంక యింత ముఖ్యమైన ఘట్టం కూడా అంతే. డిగ్రీ పరీక్షలవ్వగానే నాకు రవితో పెళ్ళయిపోయింది. ఆయన సాహచర్యంలో నా జీవితం పరిపూర్ణ మయినట్టనిపించింది. రోజులు నెలలుగా, నెలలు సంవత్సరాలుగా మారిపోయాయి. మనవలు, మన వరాళ్ళు కూడా పుట్టారు. అయితే అమ్మ అన్నట్టే ఏనాడైనా కూడా ఇతడిని ఎందుకు పెళ్ళి చేసు కున్నానా అని బాధ పడవలసిన అవసరం రాలేదు. ఇన్ని సంవత్సరాలుగా నేను చాలా సంతోషంగా వున్నాను. ఆయన మాత్రం "పెళ్ళికి ముందు నీ సిగ్గు, పట్టుదలతో మనిద్దరం కలసి తిరగకుండా చేశావు. ఆ థ్రిల్ లేకుండా చేశావు. అందుకు మాత్రం నిన్ను క్షమించలేను" అంటుండేవారు.

*** ***

ఆలోచనలలోంచి, గదిలోంచి బయటికి వచ్చాను. 'నా ప్రేమ కథ స్మితకి చాలా కుతూహలమ్ముంచ వచ్చు' అని అనుకున్నాను. వరండాలోకి వచ్చాను. డాక్టర్ రవీంద్రనాథ్. ఎం.ఏ. పి.హెచ్.డి. అన్న నేమ్ ప్లేట్ చూస్తుంటే నా పెదవులపై దరహాసం విరి సింది అలనాటి జ్ఞాపకాలను తడుముతున్నట్టుగా.

"ఏవిటోయ్ నీలో నువ్వే నవ్వుకుంటున్నావు? నాకు కూడా చెప్పు" అంటూ వచ్చారు ఆయన. ఆయనే నా బోయ్ ఫ్రెండ్. ఆయనే నా ప్రియుడు. ఆయనే నా భర్త అని తెలిస్తే స్మితకి మా ప్రేమ కథ చప్పగా అనిపిస్తుందేమో. ప్రేమంటే ఏమిటో స్మితకి చెప్పాలి. ప్రేమంటే రెండు కళ్ళు, రెండు శరీరాల కలయిక కాదని. ఎదుటి మనిషి మనసుని అర్థం చేసుకుని స్నేహం, సానుభూతి, ఆప్యాయత అందివ్వడం, బేషరతుగా ఒకరినొకరు ఇష్టపడడం అని, "నిన్ను నిన్నుగా ప్రేమించుటకు, నీ కోసమె కన్నీరొలికించుటకు తోడుండే భాగ్య మని " మహాకవి మాటల్లో చెప్పాలి. అంతే తప్ప ప్రేమంటే ఒక అవసరాలు తీర్చుకునే మార్గం కాదని, ఆకర్షణ అంతకంటే కాదని, అది మనసు పొరల్లోంచి పెల్లుబికి వచ్చే మధురమైన భావన అని స్మితకి జ్ఞానబోధ చేయాలి. తనని ఏమాటన్నా బాధ లేదు కాని ప్రేమంటే తెలియదని అట పట్టించడం మాత్రం తను సహించలేదు. అది నా మనవరాలు కనుక, ఇంకా ప్రేమలో పడలేదు కనుక చెప్పవలసిన సమయం కూడా ఇదే. ఇప్పుడే చెబితే తప్పటడుగులు వేయకుండా జీవితాన్ని సరైన మార్గంలో నడిపించుకుని ప్రేమించే హృదయాన్ని తెలుసుకుంటుంది. అందుకుంటుందనే నమ్మకం నాకుంది" అనుకుంటూ స్మిత దగ్గరకు నడిచాను ప్రేమ తత్వం బోధపరచడానికి.



## రాణీకి గోవిందా పొగడ్తలు

గోవిందాతో కలిసి స్విట్జర్లాండ్‌లో షూటింగ్‌కి వెళ్ళిన రాణీ ముఖర్జీ ఏం మంత్రం వేసిందో ఏమో గానీ, గోవిందా ప్రతి స్టేట్‌మెంట్ లోనూ రాణీ ముఖర్జీ గురించిన పొగడ్తలు చోటుచేసు కుంటున్నాయి. టైమ్‌కు వస్తుందనీ, చెప్పిన పని చెప్పినట్లే చేస్తుందనీ, ఇబ్బంది పెట్టదనీ, ఇలా... రాణీ గురించి చాలా రకాలుగా చెప్పేస్తున్నాడు గోవిందా.


## రూ. 2,50,000/- విలువైన బహుమతులు గెలుపొందండి

| | | |
|---|---|---|
| 10 | | |
| | 11 | |
| | | 12 |

ప్రత్యేక బహుమతి:
హీరోహోండా మోటార్ సైకిల్
లేదా చేతక్ స్కూటర్ లేదా కలర్
టి.వి., కన్సొలేషన్ బహుమతులు:
పరస్పర లాభ పథకం క్రింద
కెమెరా, టూ - ఇన్ - వన్,
ట్రాన్సిస్టర్, శారీస్,
చేతి గడియారాలు

| | | |
|---|---|---|
| 8 | 13 | 6 |
| 7 | 9 | 11 |
| 12 | 5 | 10 |

ఉదాహరణలో చూపినట్లుగా ఇన్‌లాండ్/ఎన్వలప్‌పై 9 చదరాలు తయారు చేయండి. 7 నుంచి 15 వరకు గల అంకెలను ఉపయోగించి అడ్డంగా, నిలువుగా, ఏటవాలుగా ఎటు కూడినా మొత్తం 33 వచ్చేలా చూడాలి.
ఒక అంకె ఒకేసారి ఉపయోగించాలి. 10 రోజుల్లోగా మీ ఎంట్రీలు ఆర్డినరీ మెయిల్‌ద్వారా పంపించండి. మొదట స్వీకరించిన 10 ఎంట్రీలకు టైటాన్ వాచ్ గోల్డ్ చెయిన్ బహూకరించబడును.

SIGMA SALES INDIA (AJSW)
DHALLUPURA, DELHI- 110 096